



## ఎండి పోతున్న వరి పోలాలు
# లబోదిబోమంటున్న రైతులు

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/ రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి రాజన్నపేట శివారులోని ఎస్ ఎస్ 10 ట్రాన్స్ఫార్మర్ పరిదిలో ఫీజు వైర్ తరచుగా కాలిపోయి వరి పంటలు ఎండి పోతున్నాయని దీంతో తాము రాత్రి పగలు పోలాల వద్దే పడుకునే పరిస్థితులు ఏర్పడినాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ మేరకు రైతులు ల్యాగల నరసింహారెడ్డి, శంకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, బీరయ్య యాదవ్, కల్లూరి సత్యపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నాగిరెడ్డి తదితర రైతులు సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హారిని ఏఇ పృథ్వీధర్ గౌడ్ ను జూన్ 16న కలిసి డబల్ ఫీడర్ను ఏర్పాటు చేయాలని కోరారు. వెంటనే పరిస్థితిని సమీక్షించి డబల్ పీడర్ను ఏర్పాటు చేయాలని లైన్మెన్ లక్ష్మణ్ ను లైన్ ఇన్స్పెక్టర్ దేవయ్య లను ఏఈ ఆదేశించినప్పటికీ ఖర్చులన్నీ భరిస్తామని రైతులు చెప్పినప్పటికీ ఇప్పటివరకు ఏస్ట్ మెంటు వేయలేదని రైతులు ఆరోపించారు.

సెస్ సిబ్బంది డబుల్ ఫీడర్ వేయడం లేదు ఏస్ట్ మెంట్ వేయడం లేదు ఫీజు పోతే వేయడం లేదని ఏవరు అటు దిక్కే రావడం లేదని దీంతో పంట పొలాలు ఎండిపోతున్నాయి. తామే ఫీజు వైర్ వేసుకునే పరిస్థితులు ఏర్పాడ్డాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

ఎస్ ఎస్ 10 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కింద ప్రస్తుతం 21 వ్యవసాయ పంపుసెట్ల కు 100 హెచ్ పి విద్యుత్ సరపరా జరుగుతుందని తెలిపారు. ఇప్పటికైనా డబల్ పీడర్ ఏర్పాటు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని రైతులు తెలిపారు.




## అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ మైసమ్మ కొలువు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 16: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణం బూడిదగడ్డ బస్తిలో శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారు ఆలయంలో శ్రీ మైసమ్మ కొలువు అంగరంగ వైభవంగా జరిగింది అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని బోనాలు సమర్పించుకున్నారు చిన్న పెద్ద తారతమ్యాలు లేకుండా అందరూ కలిసిమెలిసి సోదరుభావంతోటి ఈ ఉత్సవాలు జరుపుకున్నారు 1963 సంవత్సరంలో పాశి కులస్తులచే ప్రతిష్టింపబడి 1955 సంవత్సరం నుండి శ్రీ నరేంద్ర భవాని స్వామి వారి ఉపవాస బలంతో దినదిన ప్రవర్ధమానంగా వెలువందుతూ భక్తుల పాలిట కొంగుబంగారమై వెలసిల్లే చల్లని తల్లి శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారు ప్రతి సంవత్సరం వార్షికముగా నిర్వహించే ఆషాడ మాస బోనాల జాతర భక్తుల సహాయ సహకారంతో అత్యంత వైభవముగా జరిపించుటకు అమ్మవారి ఆజ్ఞగా నిశ్చయించడం అయినది కావున భక్త మహాశయువులందరూ బోనాల జాతర ఉత్సవములు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతిరోజు అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించి మీ శక్తి కొలది ధన ద్రవ్య వస్తు సంపూర్ణ సహకారం అందించి అమ్మవారు అనుగ్రహమును పొంది తరించగలరని కాశి ఉపాసకులు శ్రీ నరేంద్ర బావని స్వామి అన్నారు 16 తారీఖున శ్రీ ఉప్పలమ్మ కొలువు 17 తారీఖున మైసమ్మ కొలుపు 18 తారీఖున శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి రధోత్సవం 19 తారీఖున శ్రీ బడారి దుర్గమ్మ దేవి కొలువు 20వ తారీఖున మహా చండి హెూమం ఈ కార్యక్రమాలు అన్నిటికి భక్త మహాసేయులు పాల్గొని దేవుని ఆశీస్సులు పొందాలని శ్రీ నరేంద్ర భవాని స్వామి అన్నారు.

## తాండ్ర సదానందం మూడవసారి సిపిఐ జిల్లా కార్యదర్శి



గోదావరిఖని టౌన్: పెద్దపల్లి జిల్లా సిపిఐ కార్యదర్శిగా తాండ్ర సదానందం మూడోసారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచిన పార్టీ నాయకత్వానికి, జిల్లా కమిటికి కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యతను నిజాయితీగా నిర్వర్తించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉపాధ్యాయుల భర్తీ హామీతో రిలే దీక్షల విరమణ




కుక్కునూరు: కుక్కునూరు మండలంలోని ఖాళీ ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం నిర్వహిస్తున్న రిలే దీక్షలు జిల్లా విద్యాధికారి హామీపై విరమించాయి. SFI, CPM, CPI, కాంగ్రెస్, YCP, CITU, గిరిజన సంఘం ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా కొనసాగిన దీక్షలకు ఏఎంఓ శ్రీనివాసరావు నిమ్మరసం ఇచ్చి ముగింపు పలికారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మండలంలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని, విద్యార్థులకు నాణ్యమైన విద్య కలిగించాలంటే తక్షణమే ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం నిమ్మకు నీరెత్తినట్టు ఉందని విమర్శించారు. ఈ నేపథ్యంలో ఏఎంఓ ద్వారా DEOతో మాట్లాడిన నాయకులకు, నాలుగు రోజుల్లో సమస్య పరిష్కారమవుతుందని, డిప్యుటేషన్ ప్రక్రియ మొదలైందని, విద్యా వాలంటీర్ల నియామకంపై చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ దీక్షల్లో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు యర్రంశెట్టి నాగేంద్రరావు, సీపీఐ కార్యదర్శి కొన్నే లక్ష్మయ్య, ఎస్ఎఫ్ఐ నేత కె.లెనిన్, కాంగ్రెస్ నాయకులు వద్దే రఘు, వైఎస్సార్సీపీకి చెందిన మల్లెల చంటి నాయుడు తదితర పాల్గొన్నారు.

## స్కాలర్షిప్, రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

గోదావరిఖని టౌన్: పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పిడిఎస్యు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులు సీఎం రేవంత్రెడ్డికి ఉత్తరాలు రాశారు. రామగుండం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రంలో రూ.8,000 కోట్ల బకాయిలు పెండింగ్లో ఉన్నాయని పిడిఎస్యు నేత ఇరుగురాళ్ల కళ్యాణ్ తెలిపారు. స్కాలర్షిప్ అందక విద్యార్థులు సర్టిఫికెట్లు తీసుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే విడుదల చేయకుంటే ఉద్యమాలు ఉధృతమవుతాయని హెచ్చరించారు. పోస్టుకార్డులు గోదావరిఖని తపాలా కార్యాలయం ద్వారా సచివాలయానికి పంపినట్లు తెలిపారు.

## నాలాల పరిశుభ్రతపై కలెక్టర్ సత్యప్రసాద్ దృష్టి

### జగిత్యాల అర్బన్లో విస్తృత తనిఖీలు



జగిత్యాల అర్బన్: జగిత్యాల అర్బన్ మున్సిపాలిటీ పరిధిలో శానిటేషన్ డ్రైవ్లో భాగంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ గురువారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఎల్ఎల్ గార్డెన్ వెనకాల 27వ వార్డులో నాలాల పరిస్థితిని పరిశీలించారు. నీటి ప్రవాహం సరిగానే ఉందా, అక్రమ నిర్మాణాలు ఉన్నాయా అనే దానిపై అధికారులను ప్రశ్నించారు. ఇల్లు గాల నిర్మాణాలపై కోర్టు ద్వారా నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ధరూర్ క్యాంప్ రామాలయం దగ్గర మేజర్ జంక్షన్ నాలాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. ధరూర్ కెనాల్ ప్రాంతంలో రోడ్ ప్రమోషన్ పనులను పరిశీలించి ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. చింతకుంట చెరువు నుంచి నీరు బయటకు వెళ్లే నాలాలను, రాజీవ్ చౌరస్తాలో డ్రైనేజీలను పరిశీలించిన కలెక్టర్... చెట్లు, ముళ్లపొదలు, వేస్టేజ్ తక్షణం తొలగించాలని సూచించారు. 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా డ్రెయిన్లు, వాగులు, ప్రభుత్వ భూముల పరిశుభ్రత పనులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 18వ వార్డులోని రామాలయం పక్కన, 1వ వార్డులోని %బా=స్రా% కాలువ వద్ద, 14వ వార్డులో శంకులపల్లి, సోడా సెంటర్ వద్ద కీలక ప్రాంతాలను శుభ్రం చేయాలన్నారు. మున్సిపల్, నీటిపారుదల, రెవెన్యూ శాఖల సమన్వయంతో డ్రైవ్ మోడ్లో ఈ పనులు కొనసాగించాలని సూచించారు. ప్రైవేట్ భూముల యజమానులు పొదలు తొలగించకపోతే జరిమానాలు విధించి, ఆ మొత్తంతో శుభ్రత పనులు చేయాలన్నారు. ఈ తనిఖీల్లో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ స్పందన, నీటిపారుదల శాఖ ఏఈ ఖాన్, ఎమ్మార్వో రామ్మోహన్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## సాగునీటి ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

### అధికారులకు సూచనలు, నిర్లక్ష్యంపై హెచ్చరిక

పాలకుర్తి : నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టుల పురోగతి, నీటి పంపకాలు, చెరువుల పునరుద్ధరణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఈ సమావేశం జరిగింది. ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయాలని, రైతులకు సమయానికి నీటి అందుబాటును కల్పించాలని అధికారులను ఆదేశించారు. నీటి పంపకాలపై నిర్లక్ష్యం తట్టుకోనని హెచ్చరించారు. చెరువులు, పంప్ హౌస్లు, కాలువలు, పైనెంపు పథకాల నిర్మాణాలపై వివరాలు కోరారు. ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిపై సమగ్ర నివేదిక అందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ శాఖ ఇంజినీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## నాలుగు లక్షల మొక్కలు నాటాలి: ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



గోదావరిఖని : సింగరేణి రామగుండం ఏరియా-1 ఆధ్వర్యంలో ఓసిపి-5 ఆవరణలో గురువారం నిర్వహించిన వనమహోత్సవంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పారిశ్రామిక ప్రాంతమైన రామగుండాన్ని కాలుష్యరహితంగా తీర్చిదిద్దేందుకు నాలుగు లక్షల మొక్కలు నాటాలని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా పేర్కొంటూ ప్రజలు మొక్కలు నాటాలని విజ్ఞప్తి చేశారు. ఎన్టీపీసీలో రూ.55 వేల కోట్లతో విద్యుత్ ప్లాంట్, మూతపడిన మేడిపల్లిలో రూ.3 వేల కోట్లతో హైడల్ విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. రామగుండాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జీఎం జీవన్ లలిత్ కుమార్, అధికారులతో పాటు కాంగ్రెస్ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ న్యాయ దినోత్సవ వేడుకలు

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జులై-17వాయిస్ టుడే: అంతర్జాతీయ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ న్యాయవాదులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి న్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేశ్ న్యాయవాదులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొయిరి భూమయ్య, ఏపీపీ శ్యామ్ ప్రసాద్ రావు, ఏజీపీ దూడం అంజనేయులు, న్యాయవాదులు దివాకర్ రావు, భూసారపు బాలకిషన్ ప్రసాద్, జోగుల రమేష్, పడాల అంజయ్య, సామల రాజేంద్ర ప్రసాద్, చీకటి సంతోష్ కుమార్, ఆవుల శివ కృష్ణ, అంబాల నర్సయ్య, స్నేహతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు..

## పెండింగ్ కేసుల పరిష్కారం 90 రోజుల పాటు మధ్యవర్తిత్వం డ్రైవ్

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 17: జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించడానికి జులై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు 90 రోజులపాటు మధ్యవర్తిత్వం డ్రైవ్ ను నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్ కార్యదర్శి ఎం. రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశం కోసం మీడియేషన్ అనే పేరుతో ఈ డ్రైవ్ ను నల్సా, న్యూఢిల్లీ సుప్రీంకోర్టు యొక్క మీడియేషన్ అండ్ కన్సిలేషన్ ప్రాజెక్టు కమిటీ సంయుక్తంగ నిర్వహిస్తుందని తెలిపారు. మధ్యవర్తిత్వం ద్వారా కక్షిదారులకు డబ్బు, సమయం సత్వర న్యాయ పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. ఈ మధ్యవర్తిత్వంలో వివాహ బంధానికి సంబంధించిన వివాదాలు, ప్రమాద క్లైమ్ లు, గృహహింస కేసులు, చెక్ బౌన్స్ కేసులు, సివిల్ క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, రుణ రికవరీ కేసులు మొదలైన కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



## న్యాయవాదులకు ఘన సన్మానం

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూలై-17వాయిస్ టుడే: అంతర్జాతీయ నేర న్యాయ దినోత్సవం సందర్భంగా సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల తిరుపతిరెడ్డి, ప్రభుత్వ న్యాయవాది దూడం ఆంజనేయులు లను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ.. అంతర్జాతీయ న్యాయం, జవాబుదారితనం మానవ హక్కుల పరిరక్షణ లక్ష్యంతో ప్రతి ఏటా జూలై పదిహేడు తేదీన అంతర్జాతీయ నేర న్యాయ దినోత్సవం జరుపుతారని తెలిపారు. అంతర్జాతీయ న్యాయస్థానం ప్రపంచ దేశాల మధ్య నిరాయుధీకరణ సాధించడం, వివిధ దేశాల మధ్య తలెత్తిన సమస్యలను మధ్యవర్తిత్వం వహించి పరిష్కరించడం, మానవాళి జీవన ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు వారి హక్కులను పరిరక్షించడం, వివిధ అంతర్జాతీయ సంస్థలను ఏర్పాటు చేసి దేశాల మధ్య సమన్వయాన్ని సాధించేందుకు నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. అలాగే న్యాయవాదులు ధర్మాన్ని రక్షిస్తూ, అధర్మాన్ని శిక్షిస్తూ సమాజ న్యాయం కొరకు నిరంతరం పాటుపడుతున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా భార్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, మా న్యాయ సేవలను గుర్తించి మమ్మల్ని సన్మానించినందుకు సంతోషాన్ని వెలిబుచ్చుతూ. సమాజానికి లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా హంగర్ రిలీఫ్ కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, న్యాయవాదులు మేకల తిరుపతిరెడ్డి, దూడం ఆంజనేయులు, పాఠశాల బాధ్యులు వినయ్ కుమార్ పాల్గొన్నారు.

## అక్రిడేషన్ లేనివారు జర్నలిస్టులు కాదా ?

### కోహెడకు గవర్నర్ వచ్చిన సందర్భంలో వర్కింగ్ జర్నలిస్టులకు అవస్థలు



వాయిస్ టుడే ప్రతినిధికోహెడ (హుస్నాబాద్ ప్రతినిధి)బీ సిద్దిపేట జిల్లా కోహెడలో గురువారం రోజున గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ స్టీల్ ప్లాంట్ ప్రారంభోత్సవం చేసుటకు వచ్చేసిన సందర్భంలో కోహెడ మండలంలో పనిచేస్తున్నటువంటి వర్కింగ్ జర్నలిస్టులకు కొందరికి పాసులు ఇవ్వకపోవడంతో వర్కింగ్ జర్నలిస్టులు అవస్థలు పడ్డారు అక్రిడేషన్ ఉన్నవాళ్లే జర్నలిస్టులా? అక్రిడేషన్ లేనివారు జర్నలిస్టులు కాదా ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేసే అటువంటి వర్కింగ్ జర్నలిస్టులకు పాసులు ఇవ్వకపోవడం ఏంటి రాష్ట్రంలో ప్రభుత్వ పరంగా అధికారికంగా ప్రోగ్రాం జరిగే అటువంటి కార్యక్రమాలకు రాష్ట్రంలో పనిచేస్తున్నటువంటి వర్కింగ్ జర్నలిస్టులందరికీ పాసులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్, జర్నలిస్టు ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర కన్వీనర్ చింతకింది సింగర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.